రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# జాతరలో టెంకాయల విక్రయానికి బహిరంగ వేలం

**దుద్యాల్, జనవరి 13, ప్రభాతవార్త:**
మండలంలోని పోలెపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయంలో 19వ తేదీ ఉదయం 11.30 గంటలకు టెంకాయల విక్రయానికి బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 19 వరకు జరిగే జాతరకు, ఫిబ్రవరి 20 నుంచి వచ్చే సంవత్సరం బ్రహ్మోత్సవాల ముందు వారంవరకు ఏడాదికి సంబంధించిన టెంకాయల విక్రయం, లడ్డూ ప్రసాదం, పులిహోర విక్రయానికి వేలం నిర్వహించ నున్నట్లు తెలిపారు. జాతరకు సంబంధించి టెంకాయల విక్రయానికి రూ.80వేలు, ఒక సంవత్సరం పాటు టెంకాయల విక్రయానికి రూ.90వేలు, లడ్డూ, పులిహోర విక్రయానికి రూ.30వేల చొప్పున డిపాజిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. వేలానికి గంట ముందు ఆలయ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించాలని ఆయన తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్షలు-2026

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 13, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ, బిసి, జనరల్ గురుకులాల్లో ప్రవేశాల కోసం 5వ తరగతి నుంచి 10వరకు కామన్ ప్రవేశ పరీక్ష-2026 జరుగుతుందని, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఒక ప్రకటనలో కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే సంప్రతించవలసిన ఫోన్‌నెంబర్లు టిజిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్-040 23391598ను, ఎంజెపిటిబిసి డబ్ల్యూఆర్ఇఐఎస్-040 23328266ను, టిజిటిడబ్ల్యూఆర్ఇఐఎస్-8333800221ను, టిజిఆర్ఇఐఎస్-040 24734899 అని వివరించారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు కుల, ఆదాయ, ఆధార్, బర్త్, స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్లు, ఫోటో కావలసి ఉంటాయన్నారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు.

# జడ్‌పి సిఈఓ ఆదేశాలు బేఖాతర్ !

-ఉత్తర్వులు ఇచ్చినా చార్జ్ ఇవ్వని ఇంచార్జి అధికారి
-సూపరింటెండెంట్‌కు ఎంపిడిఓగా బాధ్యతలు అప్పగింత
-ఇంచార్జి అధికారి వ్యవహారంపై సిబ్బంది అసంతృప్తి!
-ఇద్దరి మధ్య మూడోవ్యక్తికి రానున్న ఛాన్స్?



ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న వెంకటక్రిష్ణ

**పెద్దేముల్, జనవరి 13, ప్రభాతవార్త:**
అధికారుల ఆదేశాలు మారినా ఎంపిడిఓ కుర్చీ మారడంలేదు. సూపరింటెండెంట్ వెంకటక్రిష్ణకు ఎంపిడిఓగా జడ్‌పి సిఈఓ ఉత్తర్వులు జారీచేసినా ఇంచార్జి అధికారి రతన్‌సింగ్ చార్జి ఇచ్చేందుకు ససేమిరా అనడంతో పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన గందరగోళంగా మారింది. రోజురోజుకు ఇంచార్జి అధికారి వ్యవహారంపై సిబ్బంది అసంతృప్తి వ్యక్తంచేస్తున్నా, సీటు వదలకుండా పట్టుబట్టడం మండలంలో చర్చనీయాంశమైంది.
ఇంతకూ ఎంపిడిఓ కుర్చీ రతన్‌సింగ్‌దా, లేదా వెంకటక్రిష్ణదా అని తలలు పట్టుకుంటు న్నారు. వీరిద్దరి వ్యవహారం చూస్తే ఒకరేమో చార్జి కోసం ఎదురుచూస్తుండగా మరొకరు సీటు వదలకుండా వేలాడుతుండటం గమనార్హం. పెద్దేముల్ మండల ఎంపిఓగా పనిచేస్తున్న రతన్‌సింగ్‌కు ఇంచార్జి ఎంపిడిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన కొన్ని నెలలపాటు ఇంచార్జిగా ఉన్న సమయంలో పంచాయతీ కార్యదర్శులను వేధింపులకు గురిచేయడంతో వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ఇన్స్‌పెక్షన్ల పేరిట, వేతనాల బిల్లులకు, సెలవులు కావాలన్నా ఆ అధికారి చేతులు తడపాల్సివస్తుందనే ఆరోపణలు వచ్చాయి. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న రతన్‌సింగ్‌కు ఎంపిడిఓ బాధ్యతల నుంచి తప్పించారు. ఈక్రమంలో మండలపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వెంకటక్రిష్ణకు ఈనెల 5న పెద్దేముల్ మండల ఎంపిడిఓగా బాధ్యతలు అప్పగిస్తూ జడ్‌పి సిఈఓ అధికారికంగా ఉత్వర్తులు జారీచేశారు. ఈక్రమంలో ఈనెల 7న వెంకటక్రిష్ణ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని, మండల ముఖ్యనాయకులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు 8న ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్ళిన వెంకటక్రిష్ణకు చార్జి ఇవ్వకపోవడంతో అయోమయానికి గురయ్యారు. వెంకటక్రిష్ణకు ఎంపిడిఓగా ఉత్తర్వులు జారీచేసినా, ఉన్నతాధికారులు తనకు ఆదేశాలిచ్చాకే చార్జి ఇస్తానని రతన్‌సింగ్ చెప్పుకొచ్చారు. ఆరోగ్యకారణాలు చూపుతూ బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని స్వయంగా విజ్ఞప్తిచేసినా సంబంధిత అధికారి అనంతరం జారీ అయిన ఉత్తర్వులను అమలుచేయడంలో సహకరించకపోవడం పట్ల ఉద్యోగవర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలిసింది. అధికారిక ఉత్తర్వులు ఉన్నప్పటికీ బాధ్యతల బదిలీకి సహకరించకపోవడం వల్ల పరిపాలన వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈపరిస్థితిని తక్షణమే సరిచేయకపోతే మండలస్థాయిలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని ఉత్తర్వుల అమలును కచ్చితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజా ప్రతినిధులు డిమాండ్‌చేస్తున్నారు. వీరిద్దరు కాకుండా మూడోవ్యక్తిగా నూతన ఎంపిడిఓ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సన్నిహిత వర్గాల సమాచారం.

## ఎంపిని కలిసి విద్యుత్‌శాఖ అధికారులు



ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన విద్యుత్‌శాఖ అధికారులు

**మేడ్చల్, జనవరి 13, ప్రభాతవార్త:**
మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను విద్యుత్‌శాఖ అధికారులు కలిశారు. ఈ సందర్భంగా ఎంపికి పుష్పగుచ్ఛం అందజేశారు. వ్యవసాయ ఉచిత కరెంట్ వినియోగదారులను, గృహజ్యోతి లబ్దిదారులను కలుసుకోవడానికి చేపడుతున్న బస్తీబాట గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ కరుణాకర్‌బాబు, డిఈ జాన్ పోతురాజు, ఎడిఈ రాజ మల్లేషం, ఏఈ రాంబాబులు పాల్గొన్నారు.

## అర్బన్ పార్కు పనులను పరిశీలించిన కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**కొడంగల్, జనవరి 13, ప్రభాతవార్త:**
బొంరాస్‌పేట్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ పార్కు పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించారు. మంగళవారం జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్‌తో కలిసి అర్బన్ పార్కు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అర్బన్ పార్కులో నూతన నిర్మాణం బాగుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పార్కులో జిప్‌లైన్, వాకింగ్‌ట్రాక్ పనులను మార్చిలోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే చెర్వు సుందరీకరణ పనులకు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ సవిత, ఎఫ్ఎస్ఓ రమేష్, ఎఫ్‌బీఓ రవి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరికలు



బిఆర్‌ఎస్‌లో చేరినవారికి పార్టీకండువా కప్పుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 13, ప్రభాతవార్త:**
బిఆర్‌ఎస్‌పై నమ్మకంతో నాయకులు పార్టీలో చేరుతున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలోని శ్రీరంగవరం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 50 మంది మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదప్రజలకు లబ్దిచేకూరిందని, నాడు చేపట్టిన పనులను ప్రజలు మరిచిపోలేదని అన్నారు. బిఆర్‌ఎస్‌పై ప్రజలకు ఏనాడూ నమ్మకం తగ్గలేదని, ప్రజలపక్షాన నిలబడేది బిఆర్‌ఎస్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, బాల్‌రాజ్, యాదయ్య, జగన్‌రెడ్డి, సుదర్శన్, నవీన్‌రెడ్డి, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఆధునిక బయో టాయిలెట్

-అధికారుల నిర్లక్ష్యం..మహిళల ఇబ్బందులు




ఘట్‌కేసర్‌లో నిరుపయోగంగా ఉన్న సాముహిక మరుగుదొడ్లు

**ఘట్‌కేసర్, జనవరి 13, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పట్టణంలో సాముహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఎదులాబాద్ రోడ్డులోని సామాజిక ఆసుపత్రి, పాతమున్సిపల్ కార్యాలయం ఎదురుగా, గురుకుల్ కొండాపూర్ రోడ్డు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక ఆధునిక బయో(జీవక్రియ)టాయిలెట్స్ నిర్మించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేసి నిర్వహణపై అశ్రద్ధ చూపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం టాయిలెట్స్ నిర్మించినా, అధికారులు నిర్వహణను మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజాధనం వృథా అవుతున్నది. సాముహిక మరుగుదొడ్లు నిర్మించిన అధికారులు వినియోగంపై దృష్టిపెట్టడం లేదని, దీంతో స్థానికంగా అసౌకర్యం కలుగుతుండగా పిచ్చిమొక్కలు, చెత్తతో టాయిలెట్ ఆవరణంతా అపరిశుభ్రత నెలకొంది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి మూడుసార్లు కేంద్రప్రభుత్వ స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు వచ్చినప్పటికీ సాముహిక మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం గమనార్హం. సామాజిక ఆసుపత్రి వద్ద నిర్మించిన టాయిలెట్స్ కొన్నినెలలుగా మూతపడేశారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు, వాహనదారులు, మహిళలకు పరసరాల్లో టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే స్థలాల క్రయవిక్రయదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్‌రైటర్లు, ప్రజల సౌకర్యార్థం ఇక్కడ జనసంచారం దృష్ట్యా టాయిలెట్స్ నిర్మించినప్పటికీ నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ జిహెచ్‌ఎంసిలో విలీనంకాగా అధికారులు మాత్రం ఎలాంటి ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## ఎడ్యుకేషల్ హబ్ పనులు పరిశీలించిన కలెక్టర్



ఎడ్యుకేషన్ హబ్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**దుద్యాల్, జనవరి 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హకీంపేట్ గ్రామ శివారులో ఏర్పాటు అవుతున్న ఎడ్యుకేషన్ హబ్ ప నులు వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఆయన ఎడ్యుకేషన్ హబ్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన కాంట్రక్టర్లకు, అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న విద్యాకేంద్రాల నిర్మాణంలో ఇప్పటికే ఆలస్యం అవుతుందని, పండగ తర్వాత నిర్మాణ ప నులు వేగంగా సాగించాలన్నారు. ఫిబ్రవరి చివరి వారం వరకు దాదాపుగా పునాది దశ ను పూర్తిచేయాలని సూచించారు. ప నుల్లో నాణ్యతాప్రమాణాలు తప్పకుండా పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. విద్యాలయాలు నిర్మించే ప్రాంతం వరకు రహదారుల ు చక్కదిద్దాలన్నారు. రాష్ట్రస్థాయి అధికారులు ఈప్రాంతాన్ని ఎప్పుడైనాపరిశీలించే అవకాశం ఉందన్నారు. అధికారులు పరిశీలనకు వచ్చిన సమయంలో దారులు ఇబ్బందిగా ఉండకూడదన్నారు. విద్యాలయాల నిర్మాణాల్లో భాగంగా పునాదులు అత్యంత దృఢంగా ఉండాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, ఎడ్యుకేషన్ హబ్ ఎస్ఈ విజయభాస్కర్‌రెడ్డి, డిఈలు రాజయ్య, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ఎఈలు జనార్ధనమూర్తి, విజయభాస్కర్‌రెడ్డి, మహ్మద్ ముజీదాబా, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలి

-కార్యకర్తలకు మాజీమంత్రి సబితారెడ్డి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**వికారాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**
త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గులాబీజెండా ఎగురవేయాలని కార్యకర్తలకు మాజీమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి సబితారెడ్డి హాజరై మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించిన వెంటనే వికారాబాద్ జిల్లాల్లో అభివృద్ధి ప నులు చేపడతామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డు విస్తరణ ప నులు గతంలో చేశామని, దానికి వ్యాపారస్థుల కృషి మరువలేనిదని అన్నారు. గత ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి వల్లే వికారాబాద్ ఆర్‌ఓబి బ్రిడ్జి, అనంతగిరిలో టూరిజానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జిల్లా అయిన వికారాబాద్‌లోని గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదని మండిపడ్డారు. అన్ని మున్సిపాలిటీల్లో బిఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు గెలిపించుకొని చైర్మన్‌పదవులు కైవసంచేసుకోవాలని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యం అవుతుందని నాయకులకు దిశానిర్దేశం చేశారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలండర్ వేయకుండా ఇబ్బదులకు గురిచేస్తున్న కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని కడిగిపారేసేందుకు నిరుద్యోగులు సైతం సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, సిఎం రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లాను మార్చే దురాలోచనలో ఉన్నారని, జిల్లా జోలికివస్తే ఊరుకునే ప్రసక్తిలేదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీకి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.గోపాల్‌ముదిరాజ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, టిఎస్ఈడబ్ల్యుఐడిసి చైర్మన్ నాగేందర్‌గౌడ్, నాయకులు మల్లికార్జున్, సుభాన్‌రెడ్డి, మైనార్టీసెల్ ప్రెసిడెంట్ ఎస్‌డి గాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని బోధనలు ఆచరణీయం

-మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



విగ్రహావిష్కరణలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**ఘట్‌కేసర్, జనవరి 13, ప్రభాతవార్త:**
దేశభక్తి, జాతీయతాభావం పెంపొందించేందుకు యువత కృషిచేయాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. జిహెచ్‌ఎంసి ఉప్పల్‌జోన్ ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్ కాలనీచౌరస్తాలో ఆయన స్వామివివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా స్వామివివేకానంద యువజనసంఘం ఆధ్వర్యంలో ఫ్రైమ్‌లాండ్ రోడ్డు డివైడర్‌పై నెలకొల్పిన విగ్రహాన్ని ఎంపి రాజేందర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. యూత్‌సభ్యులు ఎంపికి శాలువాకప్పి స్వాగతం పలికారు. వివేకానందవిగ్రహానికి ఎంపితోపాటు నాయకులు ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, రాష్ట్రకార్యవర్గసభ్యులు మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్, మేడ్చల్ బి-బ్లాక్‌అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీసర్పంచి అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ ఎంపిటిసిలు రేసు లక్ష్మారెడ్డి, మేకల నర్సింగ్‌రావు, కీసరగుట్ట డైరెక్టర్ సగ్గు అనిత, గడ్డిఅన్నారం ఎఎంసి డైరెక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, కొమురవెల్లి ఉత్సవకమిటీ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్, మాజీకౌన్సిలర్లు బర్ల శశికళదేవేందర్, కొమ్మగోని రమాదేవి, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, మండలబిజెపిఅధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బసవరాజుగౌడ్, కాంగ్రెస్‌అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, బర్లరాధాకృష్ణ, బర్లదేవేందర్, మామిండ్ల చిత్తారి యాదవ్, కొంతం రాంరెడ్డి, కొత్తకొండ వెంకటేశ్, నోముల నవీన్‌ప్రకాష్, కేశవపట్నం అంజనేయులు, శశిధరణ్, ఉల్లి అంజనేయులు, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, దంతాల అనిల్‌కుమార్, సార శ్రీనివాస్‌గౌడ్, ముత్యాలు, శివరాత్రి సురేశ్, బర్ల సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

-బిఆర్‌ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల ధ్వజం
-శామీర్‌పేట ఉమ్మడిమండల ప్రెస్‌క్లబ్‌లో నేతల ఆగ్రహం



ప్రెస్‌మీటలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు

**శామీర్‌పేట, జనవరి 13, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తరువాత మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి(బిఆర్‌ఎస్) కాంగ్రెస్ ప్రభుత్వంపై, డిసిసి అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్‌పై విమర్శలు చేస్తూ నోరువిప్పారని ఎద్దేవాచేస్తూ శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని వారు స్పష్టంచేశారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మరోసారి విమర్శలుచేస్తే సహించేదిలేదని, ఖబడ్దార్ అంటూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంపై చర్చలకు సిద్ధమా అంటూ వారు సవాల్‌చేశారు. మంగళవారం శామీర్‌పేట ఉమ్మడిమండల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ ఎ-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాల్టీల కాంగ్రెస్‌పార్టీల అధ్యక్షులు తుంకి రమేశ్, దోసకాయల వెంకటేశలు మాట్లాడుతూ రెండేళ్ల తరువాత మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం ఎమ్మెల్యే బయటకువచ్చారని విమర్శించారు. గతంలో మల్కాజ్‌గిరి ఎంపిగా, మేడ్చల్ ఎమ్మెల్యేగా మంత్రిగా చేసింది ఏమీలేదని, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నా, భూములపై పెట్టిన దృష్టి ప్రజలను పట్టించుకోవడంలో పెట్టలేదని వారు ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో వారితోపాటు మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు ఇర్రి రవీందర్‌రెడ్డి, అఖిలేశ్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, కంటం కృష్ణారెడ్డి, మేడి మల్లేశ్, నర్సింగ్‌రావు, వి.లక్ష్మారెడ్డి, జి.భస్వారెడ్డి, బాలకృష్ణ, శశిధర్‌రెడ్డి, బి.రాంరెడ్డి, మల్లేశ్, భాస్కర్‌గౌడ్, కృష్ణ, జాఫర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకస్వామి అధ్యయనోత్సవాలు ప్రారంభం

-రేపు గోదాకళ్యాణోత్సవం

**ఘట్‌కేసర్, జనవరి 13, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేతమన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో అధ్యయన ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉత్సవ మూర్తులను అలంకరించి ధర్మకర్తలు, వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య అధ్యయనోత్సవాలు ప్రారంభించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామిని దర్శించుకొని పూజలుచేశారు. ఈనెల 15న గోదారంగనాయకస్వామి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## అన్నోజిగూడ కెనరా బ్యాంకులో మంటలు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:**
పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ కెనరాబ్యాంకులో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగిలి మంటలు చెలరేగాయి. ఈ సంఘటన పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకుని ఫైర్‌సిబ్బందికి సమాచారం అందించి మంటలను అదుపుజేశారు. బ్యాంకులోని ఒగదిలో నుండి మంటలురావడం గమనించి కిటికిడోర్ తెరిచి లోపలికివెళ్లారు. మంటలపై నీళ్లుచల్లి మంటలను అదుపుచేశారు. ఫైర్‌సిబ్బంది వచ్చేలోపే స్థానికులసహాయంతో పోలీసులు మంటలను అదుపుజేశారు. విద్యుత్‌షాక్‌వల్లే మంటలు చెలరేగినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంకులోని కొన్నిఫైళ్లు కాలిపోయినట్లు బ్యాంకుమేనేజర్ పేర్కొన్నారు. పోచారం ఐటి కారిడార్ సిఐ రాజువర్మ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దాడిచేసిన ముగ్గురు వ్యక్తుల రిమాండ్

**పూడూరు, జనవరి 13, ప్రభాతవార్త:**
గ్రామచౌరస్తాలో ఓవ్యక్తిపై దాడిచేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌రెడ్డి కథనం ప్రకారం.. వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన పి.శ్రీనివాస్‌రెడ్డి అనేవ్యక్తిపై అదేగ్రామానికి చెందిన ఎండి తాజుద్దీన్, ఎండి మోహిజ్, పి.నర్సింహ్మారెడ్డిలు సోమవారం సాయంత్రం సుమారు 5గంటల ప్రాంతంలో గ్రామ చౌరస్తాలో అడ్డగించి దాడిచేశారు. ఈవిషయంపై బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసునమోదు చేసుకొని పైన పేర్కొన్న నిందితులను మంగళవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## యంనంపేట్‌లో కన్నులపండుగగా శ్రీగోదారంగనాథస్వామి కల్యాణోత్సవం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు, భక్తులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:**
పోచారం డివిజన్ యంనంపేట్‌లోని శ్రీరంగనాథస్వామి దేవాలయంలో తిరుప్పావై ధనుర్మాస ఉత్సవాల్లోభాగంగా మంగళవారం శ్రీగోదారంగనాథ స్వామి కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా కన్నులపండుగగా జరిగాయి. ఆలయ వేదపండితుల ఆశీర్వచనమంత్రాలతో స్వామివారికి కల్యాణం జరిపించారు. ఈసందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయకమిటీ కార్యవర్గ సభ్యులతోపాటు గ్రామనాయకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలుచేశారు. ఈసందర్భంగా యూనివర్శల్ సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణచేశారు. కల్యాణోత్సవంలో పాల్గొన్నవారిలో డివిజన్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, నాయకులు పోలగోని ప్రభాకర్‌గౌడ్, సగ్గు శ్రీనివాస్, పత్తెపు పోశెట్టి, పత్తెపు శ్రీహరి, శ్రీకాంత్, ఎస్.నాగార్జున పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత
**-డాక్టర్ రిత్విక్‌రెడ్డి**



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ రిత్విక్‌రెడ్డి

**కుల్కచర్ల, జనవరి 13, ప్రభాతవార్త:**
క్రీడలు, మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తనయుడు డాక్టర్ రిత్విక్‌రెడ్డి అన్నారు. మంగళవారం డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, ఏఎంసి చైర్మన్ ఆంజనేయులతో కలిసి సంక్రాంతి సంబురాల్లో భాగంగా మండల పరిధిలోని రాంనగర్ గ్రామ పంచాయతీలో కబడ్డీ పోటీలను, బండవేల్కిచర్లలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో బండవేల్కిచర్ల సర్పంచి మడుగు శ్రీనివాస్, రాంనగర్ సర్పంచి రుక్కుబాయి, ఉపసర్పంచి గోవర్ధన్‌రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయచైర్మన్ కోట్ల మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిపి ఆంజిలయ్యగౌడ్, నాయకులు కుమ్మరి స్వామి, నర్సింలుగౌడ్, హరినాథ్‌రెడ్డి, నర్సింహరెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తాం
**-మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి**



వాలీబాల్ క్రీడలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

**కుల్కచర్ల, జనవరి 13, ప్రభాతవార్త:**
క్రీడలను మరింత పోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వాలీబాల్ పోటీలను స్థానిక నాయకులతోకలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కృష్ణయ్యగౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, వెంకటయ్య, బిచ్చయ్య, నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం
**-సర్పంచి నర్సింలుయాదవ్**



చెంచు కాలనీలో కమ్యూనిటీ భవనం భూమిపూజ చేస్తున్న సర్పంచి

**కుల్కచర్ల, జనవరి 13, ప్రభాతవార్త:**
గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సర్పంచి నర్సింలుయాదవ్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోని చెంచుకాలనీలో కమ్యూనిటీ భవనం రూ.60లక్షలతో మంజూరుకావడంతో స్థానికనాయకులతో కలిసి కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి లక్ష్మయ్య గౌడ్, వార్డుసభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు నర్సింలుయాదవ్, రాకేష్‌యాదవ్, కుమ్మరి రమేష్, ఆంజనేయులు, చెంచు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం
**-ఎస్ఐ శంకర్**



మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

**పెద్దేముల్, జనవరి 13, ప్రభాతవార్త:**
ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామంలో సర్పంచి, ఉపసర్పంచి, గ్రామపెద్దల సహకారంతో 12 సిసి కెమెరాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే బిఆర్ఎస్‌లో చేరికలు
**-మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గుర్క జైపాల్‌యాదవ్**



పార్టీలో చేర్చుకుంటున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**
తప్పుడు వాగ్దానాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను మోసంచేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారపీఠం దక్కించుకున్నదని కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు. అధికారదాహంతో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 420 హామీలు ఇచ్చి మభ్యపెట్టిందని, రెండున్నరేళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాశే ఎదురవుతున్నందున ప్రజలు అధికారపార్టీపై తిరగబడుతున్నారని ఆయన తెలిపారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల తీరును వ్యతిరేకిస్తున్నప్రజలు ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్‌ని విశ్వసిస్తూ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ఆమనగల్లుమండలం మేడిగడ్డతండా గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్‌పార్టీల పలువురు నాయకులు 40మంది మంగళవారం బిఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారని జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, ఆధ్వర్యంలో మేడిగడ్డ తండాకుచెందిన కొంతమంది మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీచైర్మన్ ఎడ్మ సత్యం, జైపాల్‌యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి చేర్చుకున్నారు.

ఈసందర్భం గా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనమే బిఆర్ఎస్ పార్టీలో చేరికలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనతో, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ప్రజలు తిరగబడే రోజు దగ్గర పడిందని, అభివృద్ధి పేరిట కాంగ్రెస్‌ప్రభుత్వం మానసికంగా ప్రజలను హింసిస్తుందని ఆరోపించారు. ప్రజలు మరోసారి కెసిఆర్ నాయకత్వం కోరుకుంటున్నందునే ఈమధ్య జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుకూల ఫలితాలను సాధించిందన్నారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి కెసిఆర్, బిఆర్ఎస్‌పక్షాన నిలబడుతారని శ్రీనివాస్ రెడ్డి జోస్యంచెప్పారు. ఈకార్యక్రమంలో ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్, కిరణ్, వెంకటేశ్, మహేశ్, గుత్తి బాలస్వామి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డును తరలించేవరకు బిజెపి ఆందోళన
**-మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా**
**-ధర్నాలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత ఆచారి**



మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బిజెపి పార్టీ

**ఆమనగల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భారీసంఖ్యలో తరలివచ్చిన కమలనాథులతోపాటు జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు, బిజెపి సీనియర్ నేత తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్‌లు పాల్గొన్నారు. గంట పాటు కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆందోళనకారుల నినాదాలతో మున్సిపాలిటీ కార్యాలయప్రాంతం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు, కమిషనర్‌కు ఆందోళనకారులు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, మండల పార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను, పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, నాయకులు వైస్‌చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, సుందూరి చంద్రశేఖర్, చెన్నకేశవులు, విజయ్‌కృష్ణ, బైకని శ్రీశైలంయాదవ్, వరికుప్పల శ్రీనివాస్, విష్ణు, తల్లోజు శ్రీను, పాలాది శ్రీను, ఆనంద్‌గోజే, వడ్డెరాజు, తోట మల్లేశ్, గాజుల మల్లయ్య, పద్మప్రశాంత్, మొక్తాల వెంకటయ్య, రేవల్లి రాజు, అశోక్‌యాదవ్, రేవల్లిరాజు పాల్గొన్నారు.

## సొమ్మొకరిది సోకు ఇంకొకరిది
**-రంగారెడ్డి జిల్లా సాంస్కృతికశాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి**



రేషన్‌షాప్‌ను సందర్శిస్తున్న నరేందర్‌రెడ్డి, తదితరులు

**కేశంపేట, జనవరి 13, ప్రభాతవార్త:**
సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అని రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విభాగం కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రేషన్ షాపుల వ్యవహార శైలి ఏ మాత్రం బాగాలేదని, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరి సరికాదని పేర్కొన్నారు. రేషన్ షాప్‌ల్లో ఇస్తున్న బియ్యం కేంద్రానిది 5 కిలోలు, రాష్ట్ర వాటా కేవలం 1కిలో మాత్రమే అని అన్నారు. మంగళవారం రేషన్ షాప్‌లో లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్న కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అందులో కేవలం తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటో, ఉప ముఖ్యమంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఫోటోలు మాత్రమే పెట్టడం ఏమాత్రం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేషన్ షాపులలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటో పెట్టాల్సిందే అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో తగిన పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులను మభ్యపెట్టి రైతుబంధు ఎగనామం పెట్టారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం దిశగా బిసిల అడుగులు
**-సంక్రాంతి తర్వాత సర్పంచులకు సన్మానం**
**-లైబ్రరీ మాజీ చైర్మన్ లక్ష్మణ్ వెల్లడి**



బిసి సమావేశంలో పాల్గొన్న నేతలు

**తాండూరు, జనవరి 13, ప్రభాతవార్త:**
రాజ్యాధికారం దిశగా బిసిల అడుగులు పడుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్ అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అనేక ఎన్నికల్లో బిసిలకు అవకాశాలు పెద్దగా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై రాజకీయ పార్టీల మెడలు వంచి ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్లు సాధించుకుంటామని స్పష్టంచేశారు. సంక్రాంతి తర్వాత జిల్లాలో గెలుపొందిన బిసి సర్పంచులకు వికారాబాద్‌లో సన్మానకార్యక్రమం చేపడతామని తెలిపారు. మంగళవారం తాండూరులో కందుకూరు రాజ్‌కుమార్ నివాసంలో జరిపిన బిసి సర్పంచుల సన్మాన సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు. వికారాబాద్‌లో జిల్లాస్థాయి సర్పంచుల సన్మానకార్యక్రమానికి బిసి మంత్రులను ఆహ్వానిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వచ్చినా మన్నెగూడ పరిసరాల్లో కార్యక్రమం చేపడతామని చెప్పారు. తాండూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని లక్ష్మణ్ కోరారు. సమావేశంలో సీనియర్ కౌన్సిలర్ పటేల్ నర్సింహులు, బిఆర్ఎస్ సీనియర్ నేత శ్రీనివాసచారి, మర్పల్లి మాజీ ఎంపిపి కల్కొడ నర్సింహులు, వికారాబాద్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, యాదగిరియాదవ్, తాండూరు మాజీ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశ్, లెక్చరర్లఫోరం నేత పర్యాద రామకృష్ణ, పూజారి పాండు, ధారూరు మండలం అంతారం పాండుగౌడ్, మంబాపూర్ సర్పంచి యాలకి భార్గవి శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత
**-ఇన్స్పెక్టర్ నరసయ్య**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఇన్స్పెక్టర్ నరసయ్య

**కొత్తూరు, జనవరి 13, ప్రభాతవార్త:**
కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ జెపి దర్గాలో అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం కొత్తూరు ఇన్స్పెక్టర్ నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామసర్పంచి, వార్డుసభ్యులు, యువత, గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 100 మందికి పైగా ఈ అవగాహన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్‌సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ కార్యాలయాలు ప్రకటిస్తే పోటీకి బిజెపి దూరం
**-జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పూర్వసమితి, కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కొరకు బిజెపి సంచలనమైన నిర్ణయం తీసుకుందని బిజెపి రాష్ట్ర నాయకుడు, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. రాష్ట్రప్రభుత్వం జిల్లాల పునర్విభజనల కార్యాచరణలు చేపడితే ప్రజాడిమాండ్ మేరకు కల్వకుర్తిని జిల్లాగా ప్రకటించాలని, అలాగే ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల పాలనాసౌలభ్యం కోసం ఆమనగల్లు పూర్వసమితి కేంద్రానికి ఆర్టీఏ, ఆర్డీఓ, ఎసీపీ, సబ్ రిజస్ట్రార్‌కార్యాలయాలతోపాటు ఆమనగల్లు మున్సిపాలిటీకి రూ.50కోట్లు మంజూరు ప్రకటిస్తే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పోటీకి దూరం ఉంటుందని, ఏకగ్రీవానికి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, జిల్లా నాయకులు గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, పార్టీ శ్రేణులతో కలిసి ఆచారి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనునిత్యం బిజెపి ప్రజలపక్షాన నిలబడి ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని చెప్పారు. ఈప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో పుట్టినగడ్డ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, నియోజకవర్గ అభివృద్ధిని ముఖ్యమంత్రి స్వయంగా భుజాన వేసుకోవాలని ప్రజలు డిమాండ్‌చేస్తున్నట్లు ఆచారి తెలిపారు. అన్నివిధాలుగా అర్హత కలిగిన కల్వకుర్తి ప్రాంతానికి జిల్లా కేంద్రంగా అర్హతలు కలిగి ఉందని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి, కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణ రెడ్డిలు అఖిలపక్షం ఏర్పాటుచేసి ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించాలని ఆచారి కోరారు. అలాగే నాలుగుమండలాలకు ముఖ్యకూడలి అయిన ఆమనగల్లులో డివిజన్ కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు ప్రభుత్వ సేవలకు దూరభారం ఎదుర్కొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆచారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాకాంక్షను తీర్చాలనే ఆకాంక్షతో బిజెపి రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయకుండా సంచలన నిర్ణయం ప్రకటిస్తుందని తెలిపారు. బిజెపి నిర్ణయానికి ప్రభుత్వం సానుకూలంగా కట్టుబడి ఉండాలని ఆచారి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, తల్లోజు విజయ్‌కృష్ణ, శ్రీకాంత్‌సింగ్, గాజుల మల్లయ్య, పద్మప్రశాంత్, తోట మల్లేశ్, చెక్కాల సాయికుమార్, రవిరాథోడ్, శేఖర్, భాస్కర్, పాతకోట శివ తదితరులు పాల్గొన్నారు.

## అంగడిచిట్టంపల్లిలో అంగరంగవైభవంగా మైసమ్మ బోనాలు

**పూడూరు, జనవరి 13, ప్రభాతవార్త:**
పూడూరు మండలపరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామంలో మంగళవారం మైసమ్మ బోనాలు అంగరంగవైభవంగా జరిగాయి. సోమవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు పోతురాజు విన్యాసాలతో మంగళవారం ముగిసాయి. ఉదయంపూట అమ్మవారి దేవాలయం ఆవరణలో జరిగిన రంగం కార్యక్రమంలో ఏర్పులసాని భవిష్యవాణిని వినిపించారు. ఈ సందర్భంగా అమ్మవారి చలువతో గ్రామంలో పాడిపంటలతో ప్రతి ఒక్కరు చల్లంగ ఉండాలని దీవించారు. డప్పుచప్పుళ్లమధ్య పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు భక్తులను అలరించాయి. ఈ సందర్భంగా భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.

## క్రీడలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది
**-మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న అంజయ్యయాదవ్

**కొత్తూరు, జనవరి 13, ప్రభాతవార్త:**
కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో పెండ్లిమడుగు రాజుగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం తన తండ్రి రాములుగౌడ్ స్మృతిలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీఎమ్మెల్యే అంజయ్యయాదవ్, జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్యయాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి, దశరత్‌నాయక్, మాజీ సర్పంచి రవినాయక్, కట్నరాజు, ఉపసర్పంచులు రాములుగౌడ్, ఆరోగ్యం, శంకర్‌నాయక్, నాయకులు మోహన్‌నాయక్, జయేందర్‌రెడ్డి, దయ్యాల మల్లేష్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, మైపాల్‌రెడ్డి, శివరాజ్, గూడూరువార్డు సభ్యులు లింగంగౌడ్, మైలారం నరేందర్, రవీందర్‌రెడ్డి, బోకుల రాజు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి
**-జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం**



కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారిణి

**కొడంగల్, జనవరి 13, ప్రభాతవార్త:**
ప్రభుత్వ వ్యవసాయ పథకాలు లబ్ధిపొందేందుకుగాను రైతులు విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం అన్నారు. మంగళవారం కొడంగల్ మండలంలోని రావులపల్లి, అంగడిరైచూర్ గ్రామాల్లో రైతువేదికను సందర్శించి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శంకర్‌రాథోడ్, ఏఈఓలు సుమ, పావనిల తోపాటు ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మహోత్సవం



ప్రజలచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై బి.రాజ్‌కుమార్

**దౌల్తాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఎస్సై బి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..వాహనచోదకులు తమకుటుంబాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలునడపాలని ఎస్సై సూచించారు. అనంతరం గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎంపిపి నర్సింగ్, బాన్‌సింగ్, స్థానిక నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మల్లేశ్‌ముదిరాజ్

**ధారూరు, జనవరి 13, ప్రభాతవార్త:**
ధారూరు మండలకేంద్రంలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ సంబరాలు ఘనంగా ముగిశాయి. గత వారంరోజులుగా కొనసాగుతున్న ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. పోరులో విజయం సాధించిన ధారూర్ రైసింగ్ స్టార్స్ విజేతలకు స్థానికనాయకులు మల్లేష్ ముదిరాజ్ మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పి.సంగమేష్, కె.రాము, బి.రాముగౌడ్, మోసిన్, శివ, ఆఫ్రిదీ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు




విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 13, ప్రభాతవార్త:**
ఎల్లంపేట మున్సిపాలిటీలోని శ్రీరంగవరం, నూతన్‌కల్, లింగాపూర్, ఎల్లంపేట, సైదోనిగడ్డతండా, రావల్‌కోల్, రాజబొల్లారం, రాజబొల్లారం తండా, ఘన్‌పూర్ గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా శ్రీరంగవరంలో నిర్వహించిన ముగ్గులపోటీలో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.